# నిషా

రామా చంద్రమౌళి

"హాయ్"

"హాయ్—"

"అబ్బా మీ కోసం ఈ బస్‌స్టాండ్‌లో ఎంతసేపటినుండి ఎదురు చూస్తున్నానండీ."

"అలాగా"

"అసలు మిమ్మల్ని కలవాలన్న కోరికను చంపుకోలేక ప్రత్యేకంగా మీకోసం వచ్చాను"

"మీలాంటి ఓ అందమైన అమ్మాయి నా కోసం వెతుక్కుంటూ రావడం నా అదృష్టం"

"మీ అదృష్టమేమిటండీ నా బొంద — మీలాంటి ఓ ప్రముఖ రచయితను ఇలా ఒంటరిగా కలుసుకుని మాట్లాడే అవకాశం దొరకడం నా అదృష్టంగానీ...."

"అది సరేననుకోండి....ఇంతకూ...."

"ఆఁ—ఇంతకూ .... చెప్పండీ .... అరే ఎందుకలా సిగ్గుపడుతూ మీలోమీరు ఏదో గొణుక్కుంటున్నారు"

"అబ్బే అదికాదండీ .... మరేమో .... మరేమో..."

"ఓ .. అర్థమైంది.... అసలు నాదే పొరపాటు లెండి నేనెవరో మీకు తెలియదు గదూ సారీ పరిచయం చేసుకోలేదు"

"కరెక్ట్ .... కరెక్ట్ .... అసలు మీరెవరో తెలియక నేనేమో.... మొత్తానికి మీరు మనిషిని బాగా స్టడీచేస్తారండీ...."

"యూ ఆర్ రైటర్—సరే. నాపేరు సుమిత. ఇక నా గురించి వివరాలెందుగ్గానీ .... మీ అసంఖ్యాక అభిమాన పాఠకుల్లో నేనొకదాన్ని"

"మీలాంటి ఓ అందమైన అమ్మాయి నా అభిమాని కావడం నాకెంతో గర్వంగా ఉంది."

"కాని మీలాంటి ఓ ప్రఖ్యాత రచయిత ఈ దేశంలో పుట్టి ఓ గుమాస్తాగా బ్రతకడం చూస్తుంటే నాకు మాత్రం భలే సిగ్గుగా ఉంది—"

"మీ సానుభూతికి థ్యాంక్స్ .... అబ్బ మీరెంత అందంగా నవ్వుతారండీ .... ఇంతకూ మీరేం జేస్తుంటారు."

"గల గలా నవ్వడం, మనుషులనూ, పుస్తకాలనూ చదవడం నా హాబీ"

"మీ హాబీ చిత్రంగా ఉందే"

"అది సరేగాని ఆఫీస్‌నుండి ఇంటికి పోతూ చంకలో ఆ ఫైలేమిటండీ...."

"గుమస్తా చంకలో ఫైల్స్‌గాక నోట్లకట్టలుంటాయా ? చూడండి ఈ క్లర్క్‌గాళ్ళకు ఇల్లూ, ఆఫీసూ అన్న భేదంలేదు. పని ఉందా రాత్రిబవళ్ళు పని చేయాల్సిందే. లేదా ఆఫీస్‌లో, ఇంట్లో ఎప్పుడూ నిద్రే...."

"ఐడిక్ లెకిట్ — ఏమిటండీ గాడిదలా ఈ చాకిరి కొంపలో కూడా"

"రేపు మంత్రిగారి ముందవుంచాల్సిన కాగితాలు కొన్నున్నాయి లెండి వాటి సంగతి ఇవ్వాళ రాత్రి తేల్చి పారెయ్యాలి..."

ఇంతకీ ఇప్పుడేం చేద్దామంటారు కాస్త కాఫీ గొంతుకలో పోసుకుందామా నా అభిమాన పాఠకురాలి. ఆ మాత్రమైనా మర్యాద చేయకుంటే పూర్తిగా అన్యాయమౌతుంది."

"ఆ కాఫీ ఏమిటండి అది రోజూ తాగేదేగా. అలా పార్క్‌లో కూర్చుని కులాసాగా కబురు చెప్పుకుందాం."

"ఓకే... పదండి"

"చూడండీ ఈ కొద్ది క్షణాల పరిచయంలోనే మీరెంతో సన్నిహితమై పోయినట్టూ, ఇంతవరకూ ఎన్నాళ్ళు స్నేహమో మన మధ్య ఉన్నట్టూ అనిపిస్తోంది. మీ దగ్గర ఎంతో చొరవ ఫీలౌతున్నాను"

"అబ్బ కరెక్టుగా నాకెలా అనిపిస్తోందో మీరూ అదే చెప్పారు"

"నిజంగా మీరెంత మత్తుగా, అందంగా నవ్వుతారండీ"

"ఊఁ అలాగా"

"అలా మీరు నవ్వుతుంటే ఎంత సేపైనా చూస్తూ ఉండిపోవాలని పిస్తుంది."

"ఉహుఁ.. రచయితగారు సౌందర్యోపాసకులన్న మాట....సరే, అలా ఆ పచ్చిక మీద కూర్చుందామా ?"

"ఓ"

"అసలు మీతో ఎన్నో విషయాలు మాట్లాడాలనీ, మీ రచనల గురించి చర్చించాలని అనుకుని వచ్చాను. కాని, మిమ్మల్ని చూడగానే అన్నీ మరచిపోయి మూగదాన్నై పోతున్నాను. ఐనా ఆ చంకలో ఫైలేమిటండీ. దాన్ని దూరంగా అలా పారేయండి. ఆ కాగితాల కట్టను పట్టుకున్న మిమ్మల్ని చూస్తుంటే మీలో గుమాస్తా కనిపిస్తున్నాడు గాని రచయిత కనిపించడం లేదు."

"అలాగా. ఐతే ఈ అదంతను దూరంగా పారేస్తాను. ఊఁ ఇప్పుడు చెప్పండి"

"మూర్తిగారూ ఈ రోజు మన మధ్య ఏర్పడ్డ ఈ పరిచయం స్నేహంగా మారి పరిఢవిల్లాలని నా కోరిక"

"అసలు మీతో ఇంత ఆలస్యంగా స్నేహం ఏర్పడుతున్నందుకు చాల బాధగా ఉంది."

"మిమ్మల్ని చూశాక ఈ స్నేహం, ప్రేమ, ఆత్మీయత వీటన్నింటికీ అతీతమైన ఏదో అనుభూతి కలుగుతోంది నాలో."

"అదే రాగానుబంధం సునీతగారూ."

"అబ్బబ్బ చూడండీ నేనెంత దగ్గరగా ఉన్నానో మీకు. నా చేయి మీ చేయిని తాకుతోంది"

"ఔను మీ చేయి నన్ను తాకుతూంటే ఏవేవో మధుర భావాలు పురులు విప్పుకుంటున్నాయి గుండెల్లో"

"నాకూ అలానే అనిపిస్తోంది ఏదో విద్యుత్తు నా నర నరాల్లో ప్రవహిస్తోంది మీ స్పర్శతో".

"నిజంగా. ఓహ్ ఏమిటి మత్తు ఒళ్ళంతా తిమ్మిరిగా, హాయిగా గాలిలో తేలిపోతున్నట్టుగా... మీ మాటల్లో ఏదో నిషా ఉంది."

"కాదు నిషా మీ కళ్ళల్లో మీ నవ్వులో, మీ అణువణువులో ఉంది."

"నిజంగా నేనంత అందంగా ఉన్నానా."

"ఊఁ....ఆ చీకట్లో వెలిగే లైటుకన్నా, ఆ లైటు వెలుగులో స్నానం చేస్తున్న గులాబీ రెమ్మకన్నా కోటిరెట్లు అందంగా ఉన్నావు"

"ఈ చీకటీ, చుట్టూ ఎవ్వరూ లేని ఏకాంతంలో మనిద్దరమూ, ఈ మధుర నిశ్శబ్ద సంగీతమూ ఉహుఁ.... నేను....నేను ఏవో కోర్కెలకూ, తీయని భావాలు ఒత్తిడికీ లొంగిపోతున్నాను మిస్టర్ మూర్తి నా

దగ్గరగారా.... ఇంకా... ఇంకా....'

'సీతా .... ఇలా నిన్ను చూస్తూంటే నీ అందాని ఇంకా దోసిళ్ళతో తాగేయాలని పిస్తుంది."

"ఊఁ...."

"నీ పెదవులను చూస్తూంటే ..."

"ఊఁ చూస్తూంటే"

"చూస్తూంటే ... నిన్నూ..."

"మూర్తీ .. కమాన్ ఆ పా పాడుకు పోదాంపద ..."

"కమాన్"

సునీతా నీ కౌగిలిలో స్వర్గాన్ని చూస్తున్నాను "

"మూర్తీ...."

"సీతా...."

"మూర్తీ.... ఈ పరవశంలో, ఈ నిషాలో.... ఓహ్"

"....... ...."

"ఓ .... పెదవులు చిట్లిపోతున్నాయి."

"........."

"పదండిక"

"పద .... మళ్ళీ ఎప్పుడు కనిపిస్తారు అమ్మాయిగారు ?"

"నీకు చెప్పకుండానే మళ్ళీ ఎప్పుడో మెరుపులా కనిపిస్తాను."

"అరే . నా ఫైల్ కనిపించదేం - ఏదీ?"

"సరిగ్గా చూడండి, ఇక్కడే ఎక్కడో వుంటుంది."

"లేదు .... అయ్యో ! ఎలా ? ఎలా ?"

"గాబరా పడకండి .... సరిగ్గా వెదకండి. ఓ మైగాడ్ చాలాసేపయిందే .... మా డాడీ వచ్చివుంటాడు. వస్తానండీ.... టాక్సీ !"

"నా ఫైలూ.... నా ఫైలూ ,"

సగం దూరం వచ్చాక టాక్సీడ్రైవర్ సునీతకు ఫైలు నందించాడు.

★

# వైద్య సలహాలు

ప్ర: యస్. నాగేం దప్ప; నిడుబోలు. నాకు పదిహేను రోజుల కొకసారి చలిజ్వరం వస్తూంది అప్పుడు వణుకు మూడు పోటు కూడ ఉంటుంది మందులు వాడినా తగ్గలేదు.

జ: మీ యింటికి నంచి ఓగిలించుకొని, "అంతా బాగున్నారా' అనే ప్రశ్న వేసి, గోలిలమీద నచ్చికొంమకు సంపర్కం చేసి, తాంబుపేసి వెళ్ళాడు — మీకు జ్వరం వచ్చినప్పుడు, అతని దగ్గర రక్తం తీయించుకొని అతిపిచ్చే మాత్రల్ని వేసుకోండి మీ రక్తంలో మలేరియా సూక్ష్మజీవి వున్నట్లయితే ఇంకా ఒక వారం మందులిస్తారు. దానితో తగ్గిపోతుంది. తగ్గకపోతే తగ్గిన దాకా రక్తపరీక్షలు చేస్తూ, మందు లిస్తూ వుంటారు

ప్ర: జలాలుద్దీన్, మిర్యాలగూడ: నాకు ఎముకలలో టి బి వున్నట్లుగా జిల్లా వైద్యాధికారి చెప్పి, మందులిచ్చారు. అవి వాడిన రెండు మూడు రోజులకు వాంతులై బలహీనబడిపోయినాను. కొంత కోలుకొన్నాక చెవుడు వచ్చినది టి బి. మాత్రలు యిచ్చినారు ... నాకు చెవుడు పోడానికి ఏదైనా మార్గం వున్నదా ?

జ: టి. బి. ఎముకల్లో వున్నట్లయితే, "స్ట్రెప్టోమైసిన్" సూదు లిచ్చివుండాలి ఈ మందు "ఆడిటరి" నరాన్ని (అనగా వినటానికి సంబంధించిన నరం) మీద పనిచేస్తుంది. అందువలన వినపడకపోవచ్చు.

విటమిన్ "బి" తీసుకుంటే, కొంతవరకు బాగుపడవచ్చు. అది తగ్గుతుంది.

టి. బి. మాత్రలు "ఐ. ఎన్. హెచ్." యిచ్చారేమో. ఏదేమైనా, ఎముకకు టి బి. వున్న తరువాత, మీరు తప్పక మందులు తగ్గేంతవరకు వాడాలి

—డా॥ జొన్నలగడ్డ వీరాస్వామి